మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

శుక్రవారం 15 డిసెంబరు 2023 | పేజీలు 8

అల్లంపూర్ సబ్ ట్రెజరీ కార్యాలయంలో పైసలు లేనిదే ఏఫైలు ముందుకు కదలడంలేదని బహిరంగంగా ప్రభుత్వ ఉద్యోగస్తులు విశ్రాంతి ఉద్యోగస్తులు ఆయా ఫైళ్ళకు సంబంధించిన ప్రజలు పెద్ద ఎత్తున ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కార్యాలయంలో పనిచేసే ఎస్‌టిఓ నుండి కిందిస్థాయి సిబ్బంది వరకు తమకు ముందుగా అమ్మమ్మలు ముట్టనిది ఏ బిల్లులు కార్యాలయం నుండి పాస్ కావడం లేదని ఈ అధికారులపై బహిరంగంగా పెద్ద ఎత్తున ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అల్లంపూర్ నియోజకవర్గంలోని ఆయా మండలాలలో గ్రామాలలో ప్రభుత్వ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వేతనాలు మరియు సంబంధిత బిల్లులు అల్లంపూర్ ఎస్టీఓ కార్యాలయంలో పాస్ కావాలన్న ముందుగా ఎస్‌టిఓ కార్యాలయంలో విధులు నిర్వహించే ఎస్‌టిఓకు సిబ్బందికి అమ్మెమ్మలు ముట్ట చెప్పిన తర్వాతనే ఆ యొక్క బిల్లులు వాటికి మోక్షం లభిస్తుందని నియోజకవర్గంలోని ప్రభుత్వ విధులలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది బహిరంగంగా చర్చించుకుంటున్నారు. నియోజకవర్గంలోని కొంతమంది తప్పుదారి పడుతున్న అధికారుల నిర్లక్ష్యంతో ఎలాంటి బిల్లులకు పనులు చేయకుండా అల్లంపూర్ ఎస్టిఓ కార్యాలయంకు పంపించడంతో వాటికి సంబంధించిన మెజర్మెంట్లు పనులు చేసిన ఎంబి రికార్డులను చూడకుండా అల్లంపూర్ ఎస్టిఓ కార్యాలయంలో మామూలు ముట్ట చెపితే ఎంతటి లక్షల బిల్లునైన పాస్ చేస్తామని ఈ కార్యాలయంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రభుత్వ సొమ్మును అక్రమంగా పాల్పడుతున్నారని ఆరోపణలు నిండుగా వెలువెత్తుతున్నాయి.

- అల్లంపూర్ మేజర్‌న్యూస్

# పైసా ముట్టనిదే ఫైలు కదలదు

- ఏమి తప్పులు ఉన్న పైసలు ఇచ్చి పనులు చేసుకుని వెళ్ళండి
- సస్పెండ్ అయిన అధికారులు ఎస్సార్లు చూడకుండా బిల్లులు పాస్
- ఫోన్లు చేసి రప్పించుకొని బిల్లులు పాస్ చేస్తున్న ఎస్‌టిఓ అధికారులు
- అల్లంపూర్ ఎస్‌టిఓ అధికారులపై ధర్నాలకు సిద్ధమవుతున్న సిబ్బంది?
- అధికారులకు వత్తాసు పలుకుతున్న పై అధికారులు
- ప్రభుత్వ సిబ్బంది విధులు నిర్వర్తించకపోయిన జీతాలు చేస్తున్న ఎస్‌టిఓ సిబ్బంది
- బ్రతికి ఉన్న విశ్రాంతి ఉద్యోగస్తులను చనిపోయినట్లు రికార్డులు నమోదు



ఫైల్ ఫోటో

**సస్పెండ్ అయిన అధికారుల బిల్లులు పాస్...** అల్లంపూర్ నియోజకవర్గంలోని ఎస్‌టిఓ కార్యాలయంలో ఆయా శాఖలకు చెందిన కొంతమంది అధికారులు జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులు కొంతమంది సిబ్బందిని సస్పెండ్ చేసిన ఆ అధికారుల బిల్లులను ఎస్‌టిఓ కార్యాలయంలో సంబంధిత శాఖ అధికారులు నివేదించడం జరుగుతుంది. కానీ సస్పెండ్ అయిన కిందిస్థాయి సిబ్బంది అధికారుల జాబితాను అల్లంపూర్ ఎస్టిఓ కార్యాలయంకు వచ్చిన వాటిని పరిశీలించకుండా సంబంధిత శాఖ అధికారులు ఇచ్చిన నివేదికను ఆధారంగా చేసుకొని వారు ఇచ్చే అమ్మమ్మలకు అలవాటు పడి కలెక్టర్ జిల్లా అధికారుల ఆదేశాలను బేకాతర్ చేస్తూ సస్పెండ్ అయిన కిందిస్థాయి సిబ్బంది బిల్లులను అల్లంపూర్ ఎస్టిఓ కార్యాలయంలో పాస్ చేయడం వీరికి పెట్టిన విద్యగా వర్తిస్తుంది. అల్లంపూర్ ఎస్టీఓ కార్యాలయంలో ఎన్ని అక్రమాలు జరుగుతున్న సంబంధిత ఎస్‌టిఓ శాఖ అధికారులు రికార్డులను పరిశీలించడానికి మిగతా 2లో

# కాంగ్రెస్‌కు 100 రోజుల టైం ఇస్తున్నాం

- 6 గ్యారెంటీల అమలు చేస్తే సంతోషమే
- రుణమాఫీ.. రైతుబంధు ఎక్కడ?
- సాధ్యం కానీ హామీలతో ప్రజల్ని మభ్యపెట్టారు
- అప్పులపాలు చేశారనడం చేతకానితనం
- ప్రజా తీర్పును గౌరవించి ప్రతిపక్ష పాత్ర పోషిస్తాం
- మాజీ మంత్రి, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సి. లక్ష్మారెడ్డి



**జడ్చర్ల మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి వందరోజుల గడువు ఇస్తున్నామని, ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించినట్లుగా వంద రోజుల్లో 6గ్యారెంటీలు అమలు చేయకపోతే అప్పుడు మాట్లాడతామని రాష్ట్ర మాజీ మంత్రి జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సి.లక్ష్మారెడ్డి అన్నారు. మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల మండల కేంద్రంలోని ఆయన నివాసంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని పేర్కొన్న రైతు రుణమాఫీ, 9వ తేది నుండి పంపిణీ చేస్తామని చెప్పిన రూ.15వేల రైతుబంధు ఎక్కడని ప్రశ్నించారు. అమలుకు సాధ్యం కాని హామీలను ప్రకటించి రాష్ట్ర ప్రజలను మభ్య పెట్టారని ఆయన విమర్శించారు. అబద్ధాలు మోసం ఎక్కువ రోజులు దాగవు అని, ఏదో ఒక రోజు ప్రజలు అర్థం చేసుకొని తిరగబడతారని అన్నారు. ఎన్నికల ముందు అడ్డగోలు వాగ్దానాలు ఇచ్చి, తీరా అధికారంలోకి వచ్చాక రాష్ట్రం అప్పుల్లో ఉందని తప్పించుకునే మాటలు మాట్లాడడం చేతగానితనమని అన్నారు. ఏ రాష్ట్ర ప్రభుత్వం అయినా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పరిస్థితులు.. పరిమితులకు అనుగుణంగానే అప్పులు తెస్తుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను రూపొందించి అమలు చేసిందని గుర్తు చేశారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని గొప్పగా తీర్చిదిద్దామని అన్నారు. రైతు బాగుండాలని వ్యవసాయ రంగాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేశామని అన్నారు. అయినప్పటికీ ప్రజలు ప్రతిపక్ష పార్టీ వాగ్దానాలను హామీలను నమ్మి అవకాశం ఇచ్చారని అన్నారు. ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చి ప్రజలకు లాభం చేకూర్చాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఇచ్చిన 6 గ్యారెంటీలు అమలు అయితే సంతోషమే అని అన్నారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని చెప్పారని, నెరవేర్చని యెడల ప్రజల పక్షాన తాము ప్రశ్నించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. గెలుపు ఓటములు సహజమని.. ఎవరు నిరాశ చెందవద్దని పార్టీ శ్రేణులకు ఆయన భరోసా ఇచ్చారు. తాము అధికారంలో ఉన్న 2లో

# పార్లమెంట్ ఎన్నికలవైపు.. పార్టీల చూపు



- మహబూబ్‌నగర్ బరిలో పోటీచేసేందుకు శ్రీనివాస్ గౌడ్ యత్నాలు
- భాజపా నుండి బిసి అభ్యర్థి శాంతి కుమార్ ఉత్సాహం
- డికె అరుణ రూటు సపరేటు
- కాంగ్రెస్ నుండి మరోసారి వంశీచంద్ పేరు

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** అసెంబ్లీ ఎన్నికలు ఎట్టకెలకు పూర్తి అయ్యాయి. ఇప్పుడు రాబోయే ఎన్నికలపై ఆయా రాజకీయ పక్షాలు దృష్టి సారించాయి. స్థానిక సంస్థలు, మున్సిపాలిటీ, లోక్‌సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మహబూబ్‌నగర్ జిల్లా నుండి కాంగ్రెస్, బిజెపి, బిఆర్‌యస్ పార్టీలు అభ్యర్థులను రంగంలో దించే విషయంపై తర్జన భర్జన పడుతున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో రెండు నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానాలు ఉన్నాయి. వీటిలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానం ఎస్సి అభ్యర్థికి రిజర్వు చేయబడి ఉంది. అదేవిధంగా మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానం జనరల్ క్యాటగిరి కింద కేటాయించబడి ఉంది. బిఆర్‌యస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో పరాజయం తర్వాత ఆ పార్టీలో ఎవరికి పార్లమెంట్ ఎన్నికల్లో అవకాశం కల్పించాలనే విషయం పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతుంది. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేసిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఈ సారి అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోవడంతో ఆయన నియోజకవర్గంలో పట్టు సాధించేందుకు కోసం పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తుంది. ఎలాగైన ఎంపిగా బిఆర్‌యస్ తరపున గెలుపు సాధించాలని ఈ ప్రయత్నంలో పార్టీ అధిష్టానాన్ని ఒప్పించాలని ఆయన రాష్ట్ర అధినాయకం చుట్టే ప్రదక్షనలు చేస్తున్నట్లు తెలుస్తుంది. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మిగతా 2లో

## పార్లమెంట్ ఎన్నికలవైపు.. పార్టీల చూపు

(మొదటిపేజీ తరువాయి)

బెడ్ రెస్ట్‌లో ఉండడం, మాజీ మంత్రి కెటిఆర్ ఆశీస్సులతో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఖచ్చితంగా తనకే టికెట్ వస్తుందని నమ్మకంతో తన అనుచరులకు ఇప్పటికే సంకేతాలు అందించినట్లు పలువురు పేర్కొంటున్నారు. అయితే మహబూబ్‌నగర్ లోక్‌సభ పరిధిలో ఒక్క మహబూబ్‌నగర్ నియోజకవర్గమే కాకుండా కొడంగల్, నారాయణపేట, మక్తల్, దేవరకద్ర, జడ్చర్ల, మహబూబ్‌నగర్, కల్వకుర్తి నియోజకవర్గాలు ఉన్నాయి. ఈ ఏడు నియోజకవర్గాల పరిధిలో లోక్‌సభ అభ్యర్థికి ఓటు వేయవల్సి ఉంటుంది. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఇప్పటికే మంత్రిగా పనిచేసిన నాయకుడు కాబట్టి బిఆర్‌యస్ పార్టీలో శ్రీనివాస్ గౌడ్‌ను గుర్తించి పార్టీ క్యాడర్ ఓట్లు వేస్తారని భావిస్తున్నారు. ఇదిలా ఉండగా టిఆర్‌యస్ పార్టీ తరపున జడ్చర్ల నుండి ఓడిపోయిన మాజీ మంత్రి డా॥ లక్ష్మారెడ్డి కూడా పార్లమెంట్ ఎన్నికల వైపు దృష్టి పెట్టినట్లు ఆయన అనుచరులు పేర్కొంటున్నారు. పాలమూరు బరినుండి శ్రీనివాస్ గౌడ్ పోటీచేసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక భారతీయ జనతా పార్టీ విషయానికి వస్తే అసెంబ్లీ ఎన్నికల్లో మహబూబ్‌నగర్‌లో రెడ్డి సమాజిక వర్గానికి టికెట్ కెటాయించడంతో ఈసారి పార్లమెంట్ స్థానం ఖచ్చితంగా బిసి వర్గానికే ఇస్తారని గట్టి నమ్మకంతో ఆ పార్టీ నేతలు ఉన్నారు. మహబూబ్‌నగర్ ఎంపిగా పోటీ చేసేందుకు బిజెపి రాష్ట్ర కోషాధికారి బండారు శాంతికుమార్ బిసి అభ్యర్థిగా రంగంలోకి దిగనున్నారు. ఇప్పటికే అనేకసార్లు రాజకీయంగా అనుగదొక్కబడిన శాంతికుమార్ ఈసారి ఖచ్చితంగా అధిష్టానంపై ఒత్తిడి పెంచి బిసి కోటాలో పోటీకి దిగేందుకు సిద్దం అని ఆయన అనుచరులు ఘంటాపదంగా చెబుతున్నారు. ఇందుకు శాంతికుమార్ కూడా సానుకూలత వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ విషయానికి వస్తే గతంలో మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికల్లో పోటీచేసిన ఎఐసిసి నాయకులు చల్లా వంశీచంద్ రెడ్డి పేరు మరో మారు తెరపైకి వస్తుంది. కాంగ్రెస్‌లో సీనియర్ నాయకులు అందరు కూడా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసి కొంతమంది గెలిచి మంత్రి పదవులు కూడా దక్కించుకున్నారు. ఈ నేపథ్యంలో పార్టీకి కట్టుబడి ఉన్న చల్లా వంశీచంద్‌రెడ్డి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీచేసి తన అదృష్టాన్ని పరిక్షించుకోనున్నారు. ఇదిలా ఉండగా బిజెపి జాతీయ ఉపాధ్యాక్షురాలుగా కొనసాగుతున్న మాజీ మంత్రి డి.కె. అరుణ అసెంబ్లీ ఎన్నికలకు దూరంగా ఉన్నారు. గద్వాలలో ఓడిపోతామన్న భయంతో ఆమె ఎన్నికలకు దూరంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. అయితే టిఆర్‌యస్ ప్రభుత్వం పథనమై కాంగ్రెస్ అధికారంలోకి రావడం, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 12 మేజార్టీ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఎమ్మెల్యేగా గెలుపొందడంతో డికె అరుణ రాజకీయ పరిస్థుతులను అంచనవేస్తున్నారు. ప్రస్తుతానికి బిజెపిలో ఉన్నప్పటికిని ఆమె రాబోయే రోజుల్లో బిజెపి నుండి మహబూబ్‌నగర్ ఎంపిగా పోటిచేస్తారా? లేక కాంగ్రెస్‌లో చేరి లోక్‌సభకు పోటీచేస్తారా? అని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతుంది. డికె అరుణ రూటే సపరేటు కావడంతో ఇటు ఏ పార్టీలోను స్పష్టంగా తేలడం లేదు.

## కాంగ్రెస్‌కు 100 రోజుల టైం ఇస్తున్నాం

(మొదటిపేజీ తరువాయి)

లేకున్నా నిత్యం ప్రజల మధ్య ఉంటూ సమస్యల పట్ల ప్రశ్నిస్తామని అన్నారు. కేవలం అధికారకాంక్షతో ఫేక్ యూట్యూబ్ ఛానళ్లను ఏర్పాటు చేయించి అబద్ధాలు ప్రచారం చేయించారని, ప్రజల్ని మోసం చేశారని, తెలిసో తెలియకో ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చారని, నాయకుల ఫేక్ మాటలు నమ్మడం ఇకనైనా మానుకోవాలని ప్రజలను కోరారు. తాను ఎప్పటికీ ప్రజల వెంటే ఉంటానని, ప్రజా సంక్షేమం కోసం ప్రతిపక్ష హోదాలో హుందాగా కొట్లాడుతానని అన్నారు. ఇప్పటికైనా వాస్తవాలను మాట్లాడాలని అధికార పార్టీ నాయకులను కోరారు. తమ పార్టీ నాయకులు కాంగ్రెస్లో కలవడానికి ఫోన్లు చేస్తున్నారని ఎమ్మెల్యే ప్రెస్ మీట్ లో మాట్లాడటం సబబుగా లేదని అన్నారు. శుభాకాంక్షలు తెలపడానికి, అభినందించడానికి ఫోన్ చేసి ఉండవచ్చుగా అని ప్రశ్నించారు. పార్టీలో చేరడానికి ఫోన్‌చేసిన వాళ్లు ఉంటే వారి పేర్లు బహిరంగపరచాలని కోరారు. ఇలాంటి అపవాదులు వేసి తమ పార్టీ నాయకులను, కార్యకర్తలను అవమానపరచడం తగదని హితువు పలికారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, బాదేపల్లి పీఏసీఎస్ చైర్మన్ పాలెం సుదర్శన్ గౌడ్, కౌన్సిలర్లు, సర్పంచులు, వివిధ మండలాల నుండి వచ్చిన పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోవిందమ్మ భౌతిక దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలం పేరూరు గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త రంగాపురం రాజు తల్లి గోవిందమ్మ అనారోగ్యంతో మృతి చెందనంతో ఆమె భౌతిక దేహానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవరకద్ర నియోజకవర్గం శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి మరియు టిపిసిసి ఆర్గనైజేషన్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి కౌకుంట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పైసా ముట్టనిదే ఫైలు కదలదు

(మొదటిపేజీ తరువాయి)

వచ్చిన సందర్భంలో ఎలాంటి అక్రమాలు జరగడంలేదని పై అధికారులు నివేదించడం ఎంతవరకు సమంజసం ప్రభుత్వ సొమ్మును అక్రమ అధికారులకు పై అధికారులు వత్తాసు పలకడం సరికాదని రికార్డులను పరిశీలించడానికి వచ్చిన అధికారులకు కొద్దో గొప్పో లంచాలు ముట్టజెప్పితే ఎలాంటి అక్రమాలు జరగడం లేదని వారికి అన్ని ఏర్పాట్లను సమకూర్చిన అల్లంపూర్ ఎస్టిఓ కార్యాలయంలో అధికారులు చేయడం లేదని నివేదించడంలో నిమగ్నం అవుతున్నారని ప్రభుత్వ పరిధిలోని కొన్ని శాఖల అధికారులు వీరిపై మండిపడుతున్నారు.

***బిల్లులు సమర్పించండి అన్ని మేము చూసుకుంటాం...*** అల్లంపూర్ ఎస్టిఓ కార్యాలయంలో ఎవరైనా అధికారులు విశ్రాంతి ఉద్యోగస్తులు ప్రభుత్వం నుండి రిటైర్డ్ అవుతున్న ఉద్యోగస్తులు ఏమైనా బిల్లులు వారి వారికి సంబంధించిన రికార్డులు ఉంటే వాటిని మాకు సమర్పించాలని ఎలాంటి పొరపాట్లు ఉన్న వాటిని సరిదిద్దుకునే బాధ్యత మేము చూసుకుంటామని తప్పులు ఉన్న రికార్డులను మేము సరిదిద్దాలన్న మాకు లంచాలు ఇస్తే వాటిపై మేము ఎలాంటి అభ్యంతరాలు చెప్పకుండా వాటికి సంబంధించిన బిల్లులు పాస్ చేస్తామని అల్లంపూర్ ఎస్టిఓ కార్యాలయం అధికారులు బహిరంగంగా వారికి ఫోన్లు చేసి అల్లంపూర్ ఎస్టిఓ కార్యాలయంకు రప్పించి వారికి అందిన లంచాలను దృష్టిలో ఉంచుకొని అధికారుల కిందిస్థాయి సిబ్బంది బిల్లులను పాస్ చేస్తున్నారని అనేక ఆరోపణలు నిండుగా వెల్లువెత్తుతున్నాయి. ఈ తథాంగమంతా అల్లంపూర్ ఎస్‌టిఓ కార్యాలయంలో విధులు నిర్వహించే అధికారుల ఆగడాలకు తట్టుకోలేక చాలామంది వీరిపై మండిపడుతున్నారు.

***వచ్చిన అమ్మేమలను ఓబీడీ బంకులో దాచిపెడుతున్న ఎస్‌టిఓ అధికారులు?...*** జోగులాంబ గద్వాల జిల్లాలోని అల్లంపూర్ నియోజకవర్గ కేంద్రంలో ఉన్న సబ్ ట్రెజరీ కార్యాలయంలో విధులు నిర్వహించే ఓ అధికారి వారికి వచ్చిన అమ్మేమలను తన దగ్గరగా ఉంచుకోకుండా కార్యాలయం బయటకు వచ్చి ఓ టీ కొట్టు పక్కన ఉన్న బీడీ బంకులలో దాచిపెట్టి కార్యాలయంలోకి వెళ్లుతూ ఉండడం సర్వసాధారణంగా అగుపిస్తుంది. వచ్చిన లంచాలను సాయంకాలం ఊరికి వెళ్లే సమయంలో ఆ బీడి బంకుల లో దాచిన డబ్బులను తీసుకు వెళుతున్నాడని ఆ బీడీ బంకు యజమానికి కొద్దో గొప్ప ఇచ్చి వచ్చిన మొత్తాన్ని తన జేబులో వేసుకొని వెళ్లుతున్నాడని ఆరోపణలు దండిగా వెల్లువెత్తుతున్నాయి. అల్లంపూర్ సిబ్బందిని పిలిపించాం వారిపై విచారణ చేస్తాం.. జిల్లా సబ్ ట్రెజరీ అధికారి... అలంపూర్ ట్రెజరీ కార్యాలయంలో విధులు నిర్వహించే సిబ్బంది పైన ఆరోపణలు వస్తుండడంతో వారిని జోగులాంబ గద్వాల జిల్లా కార్యాలయం కు వచ్చి వివరణ ఇచ్చుకోవాలని చెప్పాము. పూర్తిస్థాయిలో వారిపై విచారణ చేస్తాం. ఇలాంటి అక్రమాలకు పాల్పడిన తగు చర్యలు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తీసుకుంటాం.

## బీఆర్ఎస్ పాలనలో ప్రొటోకాల్ నీవ్వు, మీ మంత్రి పాటించారా.!?

### - కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గురించి మాట్లాడే కనీస అర్హత నీకు లేదు - అక్కసు మానుకో అవినీతి గట్టు




**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** బీఆర్ఎస్ పాలనలో ఎనాడైనా మీ మంత్రి, నీవు ప్రొటోకాల్ పాటించారని వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్ మండి పడ్డారు. బుదవారం వనపర్తి పట్టణం లోని ఎమ్మెల్యే మేఘారెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మీ మంత్రి నిరంజన్ రెడ్డి ఓడిపోయిన బాధల నుంచి ఇంకా కోలుకోలేని స్థితిలో ఉండి మాట్లాడుతున్నావని గట్టు యాదవ్ పై ఆయన నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గురించి మాట్లాడే కనీస అర్హత నీకు లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ పై అక్కసు వెళ్లకక్కడం మానుకో అవినీతి గట్టు అని ఆయన హితవు పలికారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది రోజుల్లోనే అభివృద్ధి జరగాలంటే ఎలా జరుగుతుందని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి మాటున అవినీతి చేసిన్నట్లు కాదన్నారు. ప్రోటోకాల్ ను మీ మంత్రి, నీవు ఎప్పుడైనా పాటించారా..ఇప్పుడు ప్రోటోకాల్ గుర్తుకొస్తుందా అని ఆయన ఎద్దేవా చేశారు.మీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రోటోకాల్ ఎక్కడ పోయిందని, ఏ కార్యక్రమం చేసినా మీ మంత్రి, మీరు ఎప్పుడు కౌన్సిలర్ల గాని, నాయకుల గాని సమాచారం ఇచ్చారా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి పది రోజులైన మున్సిపాలిటీ కార్యాలయంలో మాజీ సీఎం కెసిఆర్ ఫోటో తీయకపోవడం ఎంత వరకు న్యాయమన్నారు. మీకు అంకారం పెరిగి ప్రోటోకాల్ సోయి పోయిందన్నారు. మీరు నిద్రలో కెళ్ళి ఇంకా మేలుకోలేదని, మీ మంత్రి ఓడిపోయిన భ్రమలో ఉన్నారన్నారు. మా ఎమ్మెల్యే మేఘ రెడ్డి పాత నిధులతో వనపర్తి పట్టణంలో పలు వార్డుల్లో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ పనులకు శంఖు స్థాపనలు చేస్తె ఓర్వలేక గట్టు యాదవ్ కు ప్రోటో కాల్ గుర్తుకొచ్చిందన్నారు. మున్సిపల్ కౌన్సిలర్లను మీ మాజీ మంత్రి ఏనాడైనా మనుషుల్లా చూశారా అని ప్రశ్నించారు. వనపర్తి నియోజకవర్గంలో అభివృద్ధి అనేది ఏంటో త్వరలోనే చూయిస్తామన్నారు. మా ఎమ్మెల్యే మేగారెడ్డిని తప్పు పట్టడం సరికాదన్నారు. మా ఎమ్మెల్యే మెగా రెడ్డి వనపర్తి నియోజకవర్గం లో అన్ని పార్టీల నాయకుల , మేధావుల, అన్ని వర్గాల ప్రజల సూచనలు ,సలహాలను పాట్టిస్తూ నియోజకవర్గం అభివృద్ధి చెందేలా అడుగులు వేస్తామన్నారు.ఈ సమావేశంలో కౌన్సిలర్లు వెంకటేశ్, బ్రహయ్య చారి, చీర్ల సత్యం సాగర్, జయసుద మధుగౌడ్,సుమిత్ర యాదగిరి, విభూది నారాయణ, లక్ష్మి రవియాదవ్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాముడు,వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్, ప్రకాష్ రెడ్డి, సింగోటం, రఘు, యాదగిరి, మహమ్మద్ రఫిక్, ఎస్ కురుమూర్తి తదితరులు ఉన్నారు.

## లంబాడీలకు మంత్రి పదవి కేటాయించాలి

### - ఆదివాసి లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ ఉమ్మడి జిల్లా చైర్మన్ రుడావత్ రఘు నాయక్



**పాలమూరు మేజర్ న్యూస్:** రాష్టంలో నూతన కాంగ్రెస్ ప్రభుత్వం లంబాడీలకు మంత్రి పదవి కేటాయించాలని ఆదివాసీ లంబాడి జెయింట్ యాక్షన్ కమిటీ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా చైర్మన్ రుడావత్ రఘు నాయక్ డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రంలోని రమావత్ పంతు నాయక్ గిరిజన భవన్ లో గురువారం జరిగిన ఆదివాసీ లంబాడి గిరిజన జే ఏ సీ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వ నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రులు ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు తెలియ చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ గత ప్రభుత్వం గిరిజన లంబాడీలను మభ్యపెట్టి అబద్ధ వాగ్దానంతో మోసగించిందన్నారు. నూతన ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ లో ఇచ్చిన 12 అంశాలను అమలు చేస్తే ఆదివాసీ గిరిజన లంబాడి ప్రజల జీవితాల్లో మార్పు వస్తుందన్నారు.గిరిజనుల రిజర్వేషన్ శాతాన్ని పెంచాలని, 12 లక్షల ఆర్థిక సాయం ఇవ్వాలని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ ఇండ్ల పథకంలో గిరిజనులకు ప్రాధాన్యత కల్పించాలని,పోడు భూములను పంపిణీ చేయాలని, ప్రతి తాండాకు 25 లక్షలు కేటాయించాలని, ఎస్టీలకు మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి 500 కోట్లు నిధులు కేటాయించాలన్నారు. మైదాన ప్రాంతా గిరిజన లంబాడీలకు ఐటీడీఏలను ఏర్పాటు చేయాలని కోరారు.గిరిజన విద్యార్థులను ప్రోత్సహించేందుకు విద్యాజ్యోతి పథకం కింద పదవ తరగతికి పదివేలు, ఇంటర్మీడియట్ కు15వేలు,డిగ్రీకి 25 వేలు,పిజికి ఒక లక్ష రూపాయలు ఆ పై చదువులు చదివిన వారికి ఐదు లక్షల రూపాయలను చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ లో ప్రకటించిన విధంగా అందించేలా చూడాలని కోరారు.రౌండ్ టేబుల్ సమావేశంలో జేఏసీ కన్వీనర్ రమావత్ రవి రాథోడ్,కోఆర్డినేటర్ చత్రపతి, సభ్యులు,శ్రీను నాయక్ దాడి, చందుచౌహన్,జయ రామచంద్ర,గిరిజన విద్యార్థి సేవా సంఘం నాయకులు పురేందర్ రాథోడ్,రాజేష్ నాయక్,విజయ నాయక్, మోహన్ పాల్గొన్నారు.

## నర్సరీలను పరిశీలించిన ఎంపీడీవో



**వంగూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పోల్కంపల్లి కోనాపూర్ రంగాపూర్ రంగాపూర్ తండా గ్రామాలను గురువారం ఎంపీడీవో విజయభాస్కర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామాల్లోని ప్రకృతి వనములు డంపింగ్ యార్డులు నర్సరీలను పరిశీలించడం జరిగింది. అనంతరం ఆయన గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచనలను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## పీజీ సెంటర్స్ డైరెక్టర్‌గా ప్రొఫెసర్ జయపాల్ రెడ్డి



**మహబూబ్ నగర్ అర్బన్ మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీ లో ఫిజిక్స్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ జయపాల్ రెడ్డి పీజీ సెంటర్స్ డైరెక్టర్ గా నియామకం అయ్యారు. పాలమూరు విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ లక్ష్మి కాంత్ రాథోడ్ ఉత్తర్వులను జారీ చేశారు ఓ ఎస్డీ వీసీ డా మధుసూదన్ రెడ్డి,పీజీ కాలేజీ ప్రిన్సిపాల్ డా చంద్రకిరణ్ లు జయపాల్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా నూతన డంపింగ్ యార్డ్ ఏర్పాటు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా నూతన డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ అశ్రీత్ కుమార్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి పురపాలక సంఘం నందు డంపింగ్ యార్డ్ లేకపోవడంతో హరిహర టౌన్షిప్ వెనుక భాగంలో ఉన్న పురాతన బావిని పూడ్చుటకు చెత్తను డంపింగ్ చేయడం జరుగుతున్నదన్నారు, ఎన్నికల సమయం లో అనుకోకుండా డంపింగ్ యార్డ్ కు నిప్పు అంటుకొని పొగ రావడం వల్ల ప్రజలకు ఇబ్బందులు అయ్యాయని తెలిపారు, ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అక్కడ ఉన్న చెత్తను బయో మైనింగ్ (జీవ రసాయన) పద్ధతి ద్వారా ఎరువులు తయారు చేయుటకు పనులు ప్రారంభించడం జరిగినదన్నారు, ఇకముందు ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు కల్వకుర్తి సిబిఎం కాలేజ్ వెనకాల నూతన డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసినట్లు కమిషనర్ ఆశ్రిత్ కుమార్ పేర్కొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర మంత్రులను కలిసి శుభాకాంక్షలు తెలిపిన దేవరకద్ర ఎమ్మెల్యే





**కౌకుంట్ల మేజర్ న్యూస్:** గురువారం సచివాలయంలో రాష్ట్ర మంత్రులుగా బాధ్యతలు స్వీకరించిన ఇరిగేషన్ శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ,రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు జి. మధుసూధన్ రెడ్డి.

# యాదాచారికి అరుదైన శాస్త్ర చికిత్స

### - కిడ్నీ మార్పిడి చేసి ప్రాణాలు కాపాడిన యశోద ఆస్పత్రి వైద్య బృందం



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వైద్య రంగంలో అరుదైన శాస్త్రీయ చికిత్సలు అందు బాటులోకి వచ్చాయి.ఎంతటి ప్రా ణాంతక వ్యాధినైనా గుర్తించి దాని బారి నుంచి మనిషి కాపాడే వైద్యం వచ్చింది. ప్రస్తుతం మనిషిని నిత్యం భయపెడుతున్న వ్యాధుల్లో( డయాబెటి స్ ) చక్కెర వ్యాది ఒకటి. ఈ వ్యాధి చాపకింది నీరులా శరీరంలోని ప్రధాన అవయాలపై దాడి చేస్తుందని వైద్యు నిపుణులు చెప్పుచున్నారు.ఇటీవల వనపర్తి పట్టణానికి చెందిన శ్రీ సాయి ఆసుపత్రి నిర్వాహకులు యాదాచారి కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ బ్లాక్ ఫంగస్ బారిన పడి ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆయనకు అరుదైన శస్త్ర చికిత్స చేసి ప్రాణాలు కాపాడినట్లు హైదరాబాద్ (మలక్ పేట) యశోద ఆసుపత్రి నెఫ్రాలజిస్ట్ డాక్టర్ శశికిరణ్ చెప్పారు . గురువారం యశోద ఆసుపత్రి వైద్యులతో పాటు మార్కెటింగ్ సిబ్బంది, బాధిత కుటుంబ సభ్యులతో కలిసి ఎంవైఎస్ ఫంక్షన్ హాల్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సుమారు ఎనిమిది నెలల క్రితం యాదాచారి డయాబెటిస్ తో బాధపడుతూ ఒక కిడ్నీ పాడైపోగా డయాలసిస్ చేసినప్పటికీ ఉపయోగం లేకపోవడంతో దానిని ట్రాన్స్ ప్లాంట్ చేసేందుకు జీవన్ దాన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసి కిడ్నీ మార్పిడి చేశామన్నారు. ఆ తర్వాత మ్యూకోర్మైకోసిస్ ఫంగల్ ఇన్ఫెక్షన్ (బ్లాక్ ఫంగస్) వచ్చి ముక్కు, శ్వాస సంబంధిత సమస్యలతో బాధపడుతూ రోగి 95 శాతం ప్రాణాపాయ స్థితికి చేరుకున్నాడని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో సంబంధిత ఇఎన్టీ , శ్వాస సంబంధిత వైద్యుల బృందంతో కలిసి శస్త్ర చికిత్స చేసి రెండు వారాలపాటు మెరుగైన వైద్యం అందించడంతో యాదాచారి బ్రతికి బయటపడ్డారని, ఇలాంటి జబ్బు బారిన పడిన వారు ఐదు శాతం వరకే బ్రతికే అవకాశం ఉందన్నారు. ఇంతటి క్లిష్ట పరిస్థితిల్లో రోగితోపాటు ఆయన బంధువులు కూడా తమ వైద్య బృందానికి సహకరించడం చాలా అరుదన్నారు. యాదాచారి 61 సంవత్సరాల వయస్సులో కోలుకోవడం వైద్యుల సాంకేతిక శాస్త్ర చికిత్స గొప్ప తనమని చెప్పవచ్చన్నారు. యశోద ఆసుపత్రిలో అన్ని రకాల జబ్బులకు చికిత్సలతో పాటు శస్త్ర చికిత్సలు చేస్తామని ఆయన వివరించారు. జర్నలిస్టులకు జర్నలిస్ట్ హెల్త్ కార్డు ఉంటే 30 శాతం వెసులుబాటుతో పరీక్షలు చేస్తామని చెప్పారు. వనపర్తిలో జర్నలిస్టులకు ఉచిత వైద్య పరీక్షలు చేసేందుకు యశోద ఆసుపత్రి వైద్యుల బృందం సిద్ధంగా ఉందని, సమయం చెబితే తాము వచ్చి ఉచిత వైద్య క్యాంప్ నిర్వహిస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో ఆసుపత్రి డైరెక్టర్ గోరుకంటి పవన్ యూనిట్ కే. శ్రీనివాస్ రెడ్డి, మార్కెటింగ్ ఇన్ చా ర్జ వాసు కిరణ్ రెడ్డి, శ్రీనివాస్ చిదుర తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భూతనాథ అయ్యప్ప క్షేత్రాన్ని సందర్శించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన అధ్యక్షులు శివసేన రెడ్డి



**కొత్తకోట మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పక్కల గల శ్రీ భూతనాథ అయ్యప్ప అన్నదాన క్షేత్రాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన అధ్యక్షులు శివసేన రెడ్డి గురువారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివసేన రెడ్డి ని ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన అధ్యక్షులు శివసేన రెడ్డి మాట్లాడుతూ 44 వ. జాతీయ రహదారి పైన ఉన్న శ్రీ భూతనాథ అయ్యప్ప క్షేత్రంలో కార్తీకమాసం మొదటి రోజు నుండి సంక్రాంతి మకర జ్యోతి వరకు ప్రతిరోజు నిత్య అన్నదానం అయ్యప్ప భక్తులకు అందిస్తున్నందుకు దాతలకు ఆలయ కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షులు ధూపం నాగరాజు మాట్లాడుతూ ఇతర రాష్ట్రాలు తెలంగాణ రాష్ట్రం నుండి పాదయాత్ర పోయే అయ్యప్ప స్వాములకు వసతి కల్పించడంతోపాటు అన్నదాన (బిక్ష)అల్పాహారం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి అన్నదాన క్షేత్రాన్ని సందర్శించినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు జంగం నటరాజ్ స్వామి, కాంగ్రెస్ పార్టీ మాజీ సిడిసి చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు లింగేశ్వర్, కోశాధికారి గంగాధర్ శెట్టి, విశ్వనాథం వెంకటరమణ, రవి రెడ్డి, సాయి తేజ, గుంత మణిదీప్, గుంత కళ్యాణ్, దంతనూరు రాజశేఖర్, సీసీ కెమెర రాజ వర్ధన్ రెడ్డి, భాస్కర్, అయ్యప్ప స్వాములు. గురు స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## బండలాగుడు పోటీలను ప్రారంభించిన మాజీ సింగిల్ విండో అధ్యక్షులు సంకపురం రాముడు







**అయిజ రూరల్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా అయిజ మండలం కొత్తపల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ వరాహ ఆంజనేయ స్వామి జాతర సందర్భంగా అంతరాష్ట్ర న్యూ కేటగిరీ విభాగం వృషభ రాజుల బల ప్రదర్శన పోటీలను అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు ప్రారంభించారు. ఈ వృషభ రాజుల బల ప్రదర్శన పోటీలకు సంకాపురం రాముడు మొదటి బహుమతి దాతగా నలభై వేల రూపాయలను ఇచ్చారు. అనంతరం రాముడు మాట్లాడుతూ అనాదికాలం నుంచి వస్తున్న ఆచారాలలో సంస్కృతిలో భాగంగా మనం ఈ పోటీలను జరుపుకుంటున్నాం ఇటువంటి పోటీలను ఎటువంటి ఆటంకాలు లేకుండా అన్ని సౌకర్యాలతో నిర్వహించుకోవాలని కమిటీ సభ్యులకు సూచించారు అలాగే రైతులు మూగజీవాలను జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్, ఎంపీటీసీ,వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, ఉపసర్పంచులు, సింగిల్ విండో డైరెక్టర్స్, మాజీ ప్రజా ప్రతినిధులు, రాముడన్న సైన్యం సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చలి చంపేస్తుంది బాబోయ్..!

**- వణికిస్తున్న చలిగాలులు - రికార్డు స్థాయికి పడిపోయిన ఉష్ణోగ్రతలు**

**- పగలు సైతం చలిమంట కాచుకుంటున్న స్థానికులు**



**రాజోలి, మేజర్‌న్యూస్:** రోజు రోజుకు చలి గజగజా వణికిస్తోంది. సాయంత్రం 5 నుంచి ఉదయం 9 గంటల వరకు చలి పులిలా వెంటాడుతుంది. చలి దాటికి జనాలు గజగజా వణుకుతున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. చలికి తోడు చల్లటి ఈదురుగాలులు వీస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చలి తీవ్రతతో వైరల్ ఫీవర్ బారిన పడి ఆసుపత్రుల పాలవుతున్నారు. ఉదయం 10 గంటలు అయిన చలి తగ్గకుండా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది. రైతులు ఉదయం వ్యవసాయ పనులకు వెళ్లాలంటే కూడా వణుకుతున్నారు. చాలా మంది పిల్లలు చలి తీవ్రతకు తట్టుకోలేక పాఠశాలలకు ఆలస్యంగా వెళ్తున్నారు. సాధారణంగా తెల్లవారుజామున కనిపించే చలి మంటలు మిట్టమధ్యాహ్నం వేసుకోవాల్సి వస్తుంది. గతంలో ఎన్నడు ఈ స్థాయిలో పగటిపూట ఈ చలి గజగజలాడించిన లేదని ప్రజలు వాసులు చర్చించుకుంట్టున్నారు. పది రోజులుగా చలితో ఉక్కిరిబిక్కిరివుతున్నారు. ఈ ఉష్ణోగ్రత రోజురోజుకు గణనీయంగా పడిపోతుండడంతో సాయంత్రం 5 గంటల నుంచి చలి తీవ్రత ఎక్కువవవుతుంది. పిల్లలు, వృద్ధులు ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళ ద్విచక్రవాహనంపై తిరగలేని పరిస్థితి నెలకొంది.

**మంచు కురిసే వేళ..**

ముఖ్యంగా తెల్లవారుజామున పొగమంచు కురుస్తుంది. ఒకసారి మంచు చాలా దట్టంగా కురిసి దారి కనిపించకుండాపోతుంది. దీని వల్ల ముందు వచ్చే వాహనాలు దగ్గరకు వచ్చేవరకు కనిపించకుండా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. వాహనాలు నడిపే వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలంట్టున్నారు. లైట్లు వేసుకోవడంతో పాటు తక్కువ వేగంతో వాహనాలు నడపాలని నిపుణులు సూచిస్తున్నారు. ఉదయం, సాయంత్రం వేళ ద్విచక్ర వాహనాలపై ప్రయాణించాల్సి వస్తే జర్కిన్లు, తల, చెవులకు రక్షణగా మంకీ క్యాప్, చేతులకు గ్లౌజులు తప్పక ధరించాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

**వైద్యుల సలహాలు తప్పనిసరి..!** చాలామంది స్వెటర్లు, శాలువాలు, దుప్పట్లతో చలి నుంచి రక్షణ పొందడానికి ప్రయత్నిస్తుంటారు. గ్రామాల్లో చలిమంటలు వేసుకొని ఉపశమనం పొందుతున్నారు. వాతావరణం ఒక్కసారిగా చల్లబడడంతో ఆరోగ్యపరమైన సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. జలుబు, దగ్గు, వైరల్ జ్వరాలు సోకుతున్నాయి. చలితీవ్రతతో వృద్ధులు, చిన్నారులు ఇంటి నుంచి బయటకు రావొద్దని వైద్యులు సూచిస్తున్నారు. ఎముకలు కొరికే చలితో రక్తం గడ్డం కట్టే పరిస్థితులు ఉన్నాయని, ఈ పరిస్థితుల్లో దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు బయటకు రాకపోవడమే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.

## జాతీయస్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికైన క్రీడాకారిణి



**మక్తల్, రూరల్ మేజర్ న్యూస్:** గత నెల నవంబర్లో 15 నుండి 17 వరకు మెదక్ జిల్లా తూప్రాన్ లో తెలంగాణ రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్ ఖో ఖో పోటీలలో మక్తల్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కర్ని పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థిని శశిరేఖ పాల్గొని, రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలలో అసమాన క్రీడా నైపుణ్యతను ,క్రీడా ప్రతిభను ప్రదర్శించి జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పిఈటి, బి.రూప గురువారమువిలేకరుల సమావేశంలో తెలిపారు. జాతీయస్థాయి సబ్ జూనియర్స్ ఖో ఖో పోటీలకు ఎంపికైన శశిరేఖ ఈ నెల 15 నుండి 18 వరకు కర్ణాటక రాష్ట్రంలోని తిపుతూర్ లో జరుగు జాతీయ స్థాయి ఖో ఖో పోటీలలో తెలంగాణ జట్టు తరుపున ఆడుతుందని బి.రూప తెలిపారు. జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన శశిరేఖను, అందుకు కృషిచేసిన పి ఈ టి, బి .రూపను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, పాఠశాల హెచ్ఎం రఘువీర్ నామాజీ, సర్పంచ్ అక్రమ్, ఎంపీటీసీ రంగప్ప, విద్యా కమిటీ చైర్మన్, సభ్యులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు అభినందించారు.

## ఘనంగా రియల్ ఎస్టేట్ వ్యాపారి అశోక్ రెడ్డి జన్మదిన వేడుకలు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రనికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి అశోక్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా. రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు.టిఆర్ఎస్.పటణ నాయకులు. తదితరులు పాల్గొని. కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ నాయకులు. బండ హానిమిరెడ్డి. వాసు. ఇతర నాయకులు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి

**- విశ్రాంత పీఈటి బి.గోపాలం**



**మక్తల్, రూరల్ మేజర్ న్యూస్:** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా రిటైర్మెంట్ ఎంప్లాయిస్ పెన్షనర్స్ కు ఈనెల 13 వరకు పెన్షన్ పడలేదని, పెన్షనర్స్ కుటుంబాలు కేవలము పెన్షన్ పై ఆధారపడి అనేక ఇబ్బందులతో, హాస్పిటల్స్ ఖర్చులతొ, బ్యాంకులలో ఈఎంఐ క్రింద పెన్షన్ లోని తీసుకొని, సమయానికి చెల్లించక పెనాల్టీలు కట్టడం చాలా ఇబ్బందిగా ఉంటుందని ,నూతన ప్రభుత్వం వెంటనే పెన్షనర్స్కు జీతాలు చెల్లించాలని, నూతన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు మక్తల్ ఎస్ టి ఓ, పరిధిలోని 500 మంది పెన్షనర్స్ తరఫున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ అధ్యక్ష కార్యదర్శులు బి.గోపాలం ,బి, భాస్కర్, కోశాధికారి సిద్ధి లింగయ్య బుధవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. వారు మాట్లాడుతూ... ఇప్పటినుండి అయినా ప్రతి నెల ఒకటో తేదీన పెన్షనర్స్ కు జీతాలు చెల్లించాలని, కార్పొరేట్ హాస్పిటల్స్ లో ఉచిత వైద్యం అందించాలని, ఇండ్లు లేని పెన్షనర్స్కు , డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని, పెన్షనర్స్ కు రావలసిన మూడు డీఆర్లను నగదు రూపంలో వెంటనే చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈనెల 17న పెన్షనర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని, మక్తల్ పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 17న ఆదివారం ఉదయం 10 గంటలకు, శ్రీ సత్యసాయి మందిరంలో మక్తల్ ఎస్ టి ఓ పరిధిలోని 500 మందికి పెన్షనర్స్ కు ఘన సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశామని అధ్యక్షుడు బి.గోపాలం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మక్తల్ నూతన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కార్యక్రమానికి విచ్చేయున్నారని బి. గోపాలము తెలిపారు. మక్తల్ ఎస్ టి ఓ పరిధిలోని రిటైర్మెంట్ ఎంప్లాయిస్ అందరూ తప్పకుండా తెలియని మన మిత్రులకు సమాచారమిచ్చి అందరూ కార్యక్రమంలో పాల్గొని, మన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధ్యక్షుడు బి.గోపాలం కోరినారు. సమావేశంలో అధ్యక్ష కార్యదర్శులు బి.గోపాలం, బి. భాస్కర్ ,ఉపాధ్యక్షులు సూర్య ప్రకాష్, కిష్టయ్య గౌడ్, కోశాధికారి సిద్ధి లింగయ్య పాల్గొన్నారు.

## ఈ కేవైసి కోసం ఎల్‌పిజి ఏజెన్సీల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదు

**- జిల్లా ఎల్‌పిజి డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ. శ్రీనివాస్ రెడ్డి**



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ పథకం సిలిండర్‌కు 500 రూపాయల సబ్సిడీ స్కీంను పొందేందుకు ఈ కేవైసిని డిసెంబర్ 31 నాటికి పూర్తి చేయాలని పుకార్లు రావడంతో ఎల్‌పిజి డిస్ట్రీబ్యూటర్ల వద్దకు భారీ సంఖ్యలో వినియోగదారులు వస్తున్నారని మరియు ఈకేవైసిని పూర్తి చేయడానికి గంటల తరబడి వేచి ఉంటున్నారని రాష్ట్ర ప్రభుత్వ పథకం సబ్సిడీ సిలిండర్ కొరకు విధి విధానాలు ఇంకా మాకు అందలేదని జిల్లా ఎల్‌పిజి డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం చమురు మార్కెటింగ్ కంపెనీల ద్వారా వినియోగదారుల ఇంటి వద్దకే వెళ్లి ఈ కేవైసి ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని మాకు ఆదేశించారని, అందువల్ల మేము మా వినియోగదారులను భయాందోళన చెందవద్దని అభ్యర్థిస్తున్నామని తెలిపారు. దయచేసి ఎల్‌పిజి డిస్ట్రీబ్యూటర్ల వద్ద గుంపులు గుంపులుగా రావద్దని మరియు శాంతి భద్రతల పరిస్థితిని సృష్టించవద్దని అన్నారు. ఎల్‌పిజి డెలివరీ బాయ్ సిలిండర్ డెలివరీ కోసం మీ ఇంటిని సందర్శించినప్పుడు మీ యొక్క ఈ కేవైసి పూర్తి చేయాలని కోరారు. ఏదైనా ఇబ్బంది లేదా సాంకేతిక సమస్య ఉంటే, అప్పుడు మీరు మీ సంబంధిత పంపిణీదారులను సందర్శించాలని ఆయన కోరారు.

## తహాశీల్దార్ ఏకపక్ష నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాం

**- బీఆరెస్ మండల అధ్యక్షుడు మాడెమోని నర్సిములు**



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఇప్పటూర్ మల్లారెడ్డిపల్లి కారూర్ సంబంధించిన ఇసుక మాఫియా పై వచ్చిన ఫిర్యాదు మేరకు ఎనిమిది మందిలో ముగ్గురు పై మాత్రమే చర్యలు తీసుకొని మిగతా ఐదు మందిని విడిచి పెట్టడం సమంజసం కాదని ఏకపక్షంగా తహాశీల్దార్ నిర్ణయం సరికాదని మండల అధ్యక్షుడు మాడెమోని నర్సిములు అన్నారు. అందరిపైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి సర్పంచ్ గోపాల్ గౌడ్ యాదయ్య యాదవ్ నర్సింహా నాయక్ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతిగృహాల జోనల్ క్రీడలు

## - ప్రభుత్వ పాఠశాలల్లోనే క్రీడలకు అధిక ప్రాధాన్యత - జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్
## - క్రీడాజ్యోతిని వెలిగించి జోనల్ క్రీడలను ప్రారంభించిన కలెక్టర్, మున్సిపల్ చైర్మన్



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** ఉమ్మడి మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు. వసతి గృహాల విద్యార్థినీ, విద్యార్థుల అండర్ 14, అండర్ 17 జోనల్ స్థాయి క్రీడా పోటీలను అచ్చంపేట పట్టణంలోని ఎన్టీఆర్ క్రీడా ప్రాంగణంలో గురువారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలకు ముఖ్యఅథితిగా హాజరైన నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడా ప్రతాకావిష్కరణ జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. అంతకు ముందు నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి మహబూబ్‌నగర్, జోగులాంబ గద్వాల నాగర్ కర్నూల్ వనపర్తి జిల్లాల నుంచి వచ్చిన 1657 మంది గురుకుల క్రీడాకారులు అధికారులకు, మార్చ్‌ఫాస్ట్ చేసి అధికారులతో గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం క్రీడా జ్యోతిని వెలిగించి, పోటీలకు ప్రారంభానికి ముందు విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడా స్ఫూర్తి ముఖ్యం,క్రీడాస్ఫూర్తితో ఆడిన వారే భవిష్యత్‌లో రాణిస్తారని కలెక్టర్ ఉదయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ అచ్చంపేట మూడోసారి జోనల్ క్రీడలకు ఆతిథ్యమిస్తుందని అందుకు కృషి చేస్తున్న అధికారులకు ప్రజా ప్రతినిధులను ఆయన అభినందించారు. విద్యార్థులను పోటీ ప్రపంచంలో పోటీపడేలా ఉపాధ్యాయులు చదువుతోపాటు క్రీడల్లో రాణించేలా ప్రోత్సహించాలని సూచించారు. 7 జిల్లాల నుంచి వచ్చిన బాల బాలికలు ఆత్మవిశ్వాసంతో ఆడి విజయం సాధించాలన్నారు. కేవలం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మాత్రమే క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, తను కూడా ప్రభుత్వ పాఠశాల విద్యార్థినేనని క్రీడల ప్రాముఖ్యత ఎలా ఉంటుందో తనకు తెలుసు అని చెప్పారు.విద్యార్థుల్లోని గ్రామీణ విద్యార్థుల్లో దాగిన ప్రతిభను బయటకు తీసేందుకు జోనల్ స్థాయిలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, రింగ్ బాల్, అథ్లెటిక్, ఇండోర్, బాస్కెట్‌బాల్ పోటీలు ఎంతో ఉపయోగపడతాయన్నారు.ప్రతి విద్యార్థి జోనల్ రాష్ట్ర జాతీయస్థాయిలో రాయనించాలని ఆకాంక్షించారు.పోటీల్లో పాల్గొన్న టీంలు నాగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి, మహబూబ్ నగర్, వనపర్తి ,జోగులాంబ గద్వాల జిల్లా నుంచి గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల నుంచి 1657 మంది క్రీడాకారులు హాజరయ్యారు. వీరికి అండర్ 14, 17,లో వాలీబాల్, బాల్, కబడ్డీ, ఖోఖో, టెన్నీ కాయిట్, క్యారమ్స్, చెస్, లాంగ్‌జంప్, హైజంప్, హ్యాడ్‌బాల్‌తో పాటు అథ్లెటిక్ పోటీలు నేటి నుంచి మూడు రోజులపాటు నిర్వహించనున్నట్లు నాగర్ కర్నూల్ గిరిజన సంక్షేమ శాఖ అధికారి కమలాకర్ రెడ్డి తెలిపారు.జోనల్ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు భద్రాచలంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు.అంతకుముందు వక్తలు మున్సిపల్ చైర్మన్ పలువురు అధికారులు విద్యార్థుల క్రీడా విశిష్టతపై మాట్లాడారు.ఈ కార్యక్రమంలో అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ నరసింహా గౌడ్ .అచ్చంపేట ఆర్డీవో గోపిరామ్ .నాగర్ కర్నూల్ డిటిడబ్ల్యూ కమలాకర్ రెడ్డి. నల్లగొండ డిటిడబ్ల్యూ రాజ్ కుమార్. సూర్యాపేట డిటిడబ్ల్యూ శంకర్ .ఏటిడబ్ల్యూ లక్ష్మారెడ్డి బాలకృష్ణ అచ్చంపేట ఎంఈఓ రామారావు అచ్చంపేట సీఐ అనుదీప్ ఆయా జిల్లాల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఏ టి డబ్ల్యూ లు వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ కురుమూర్తి స్వామి హుండీ లెక్కింపు : రూ.17.87 లక్షల ఆదాయం



**చిన్నచింతకుంట,మేజర్‌న్యూస్:** పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలకు తరలివచ్చిన భక్తజనం స్వామివారిని దర్శించుకున్న అనంతరం మొక్కుల రూపేనా స్వామివారి హుండీలో వేసిన నగదును గురువారం స్వామివారి ప్రధానాలయంలో లెక్కించారు.ఆలయ ఈవో మదనేశ్వర్ రెడ్డి, సిఎఫ్ఓ రఘునాథ్, దేవస్థానం ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్ సమక్షంలో హుండీని లెక్కించగా రూ.17 లక్షల 87 వేల 463 రూపాయల ఆదాయం రావడం జరిగిందని వారు తెలిపారు.మొదటి హుండీ రూ.20 లక్షల 69 వేల 89 రెండవ హుండీ రూ.20 లక్షల 47 వేల 855 ఆదాయం రాగా మూడవ హుండీ రూ.17 లక్షల 87 వేల 463 ఆదాయం వచ్చింది. మూడు హుండీల ద్వారా రూ.66 లక్షల 05 వేల 173 ఆదాయం రావడం జరిగింది .ఈ లెక్కింపు కార్యక్రమంలో మాజీ దేవస్థానం చైర్మన్ ప్రతాప్ రెడ్డి, భక్తులు వెంకటేశ్వర్ రెడ్డి, ఆలయ అర్చకులు, దేవస్థాన సిబ్బంది, సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న తెగులపై రైతులకు అవగాహన



**ఇటిక్యాల మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలంలోని చాగాపురం, బుడ్డారెడ్డిపల్లి గ్రామాలలో గురువారం యాసంగి మొక్కజొన్న పంటలను వ్యవసాయ విస్తరణ అధికారి భరత సింహా పరిశీలించారు ప్రస్తుతం మొక్కజొన్న పంట శాకీయ దశలో ఉంది. మొక్కజొన్న పంటల యందు కత్తెర పురుగులు గమనించి ఎకరానికి నాలుగు లింగాకర్షణ బుట్టలను ఏర్పాటు చేసుకోవలసిందిగా రైతులకు సూచించడం జరిగింది. అదేవిధంగా కత్తెర పురుగు ఉధృతను గమనించి స్పైనటోరం ఏ 1 మిలీ లీటరు నీటికి కలిపి మొక్కల సుడి యందు పిచికారి చేయవలసిందిగా రైతులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## అధికారులు సర్పంచుల పనితీరు బాగుంది

### - అప్పాజిపల్లి గ్రామాన్ని సందర్శించిన ఎన్ఐఆర్‌డి బృందం





**తిమ్మాజిపేట మేజర్ న్యూస్ :** ఆదర్శ గ్రామం అవార్డు దక్కించుకోవడంలో భాగస్వాములైన అధికారుల సర్పంచుల పనితీరు బాగుందని ఎన్ ఐ ఆర్ డి బృందం అన్నారు. మండలంలోని అప్పాజీపల్లి గ్రామాన్ని జాతీయ గ్రామీణ అభివృద్ధి సంస్థ బృందం గురువారం సందర్శించారు. ఐదు రాష్ట్రాలకు చెందిన సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు నాన్ గెజిటెడ్ అధికారులు గ్రామంలో స్వచ్ఛ సర్వేక్షన్ద్వారా జరిగిన అభివృద్ధి పనుల నిర్మాణాలు పరిశీలించారు. మరుగుదొడ్లు వెంకట గుంతల నిర్మాణాలు పారిశుధ్యం సామాజిక భద్రతఅంగన్వాడి కేంద్రాల నిర్వహణ వ్యవసాయ పంటలు నీటి లభ్యతవాటి వంటి విషయాలను గ్రామ ప్రజలను అడిగి తెలుసుకున్నారు ఎస్సీ కాలనీలో తిరుగుతూ ప్రభుత్వ ఫలాలు ఏ మేరకు అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు ఆదర్శ గ్రామం అవార్డు దక్కించుకోవడంలో భాగస్వాములైన అధికారుల సర్పంచుల పనితీరు బాగుందన్నారు. గ్రామ సమీపంలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. అంతకుముందు తిమ్మాజిపేట నర్సరీ పల్లె పకృతి వనాన్ని ప్లాస్టిక్ కలెక్షన్ సెంటర్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి గ్రామ సర్పంచ్ జల్లి తిరుపతమ్మడిఎల్పిఓ రామ్మోహన్ రావు డిఆర్డిఏ ఏపీడి శ్రీనివాస్ ఎంపీటీవో కరుణాశ్రీ ఎంపీవో బ్రహ్మాచారి పంచాయతీ కార్యదర్శులు టెక్నికల్ అసిస్టెంట్లు ఉన్నారు.

## చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### - తెలంగాణ తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి



**పాలమూరు మేజర్ న్యూస్ :** ఏబిసిడి వర్గీకరణ చేయాలని కోరుతూ తెలంగాణ మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 18 19 తేదీల్లో చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ తెలంగాణ మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి పిలుపునిచ్చారు. రైల్వే స్టేషన్ దగ్గర ఉన్న ఎస్సీ కమిటీ హాల్ లో గురువారం ఏర్పాటు చేసిన మాదిగ జేఏసి జిల్లా కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగాపాల్గొన్నారు.ముందుగా చలో ఢిల్లీ కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏ బి సి డి వర్గీకరణ తో పాటు జనాభా దామాషా ప్రకారం 12 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరారు.ఈ శీతాకాల సమావేశంలోనే పార్లమెంటులో ఏబిసిడి వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. మాదిగల కోరిక నెరవేరాలని కోరుతూ జరిగే చలో ఢిల్లీ కార్యక్రమానికి జిల్లాలోని మాదిగ యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాయికంటి రాందాసు మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డమీది గోపాలకృష్ణ ,ప్రగతిశీల ప్రజా ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు ఎం ప్రవీణ్ కుమార్, నిరుద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు మిట్ట యాదయ్య,బి ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు రవికుమార్, ప్రధాన కార్యదర్శి కొమ్ము జాన్సన్ బాబు ,మాదిగ జేఏసీ విద్యార్థి జిల్లా అధ్యక్షులు నేరాలపల్లి శ్రీనివాసులు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రాజీవ్ గాంధీ అశోక్ నాయకులు ప్రసాద్, అరుణ్ కుమార్,రామలింగం ,వెంకట్ రాములు, కొత్తపల్లి కృష్ణ రావుల కృష్ణ పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
15 డిసెంబరు 2023

## అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని కమీషనర్‌కు వినతి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని 13వ వార్డు గాంధీనగర్ లో అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని గురువారం కౌన్సిలర్ సౌజన్య జనార్ధన్ రెడ్డి కమీషనర్ ఆశ్రిత్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సౌజన్య జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ 13వార్డ్ లో కొన్ని భవనాలు రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేస్తూ గాంధీనగర్ కాలనీ వాసులను ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు, గతంలో ఎన్నోసార్లు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకున్న పాపానా పోలేదని వారిపైన చట్ట ప్రకారం చర్యలు తీసుకొని అక్రమ నిర్మాణాలను తొలగించాలన్నారు, కమిషనర్ లిఖిత పూర్వకంగా ఇవ్వాలని కోరడం జరిగిందని తెలిపారు, 1962లో కల్వకుర్తి పట్టణం మున్సిపల్ గా ఉందని, ఆదాయం లేక మేజర్ గ్రామపంచాయతీగా చేశారని తెలిపారు, 2013లో నగర పంచాయతీగా ఆ తర్వాత మున్సిపల్ గా మార్చడం జరిగిందన్నారు, డీటీసీపీ లేఅవుట్ ప్రకారం ఏర్పాటు చేసిన గాంధీనగర్ లో విశాలమైన 30ఫీట్ల రోడ్లు ఉండేవని రోజు రోజుకు వాటిని కబ్జా చేస్తూ కనీసం 20ఫీట్లు లేకుండా చేస్తున్నారని చర్యలు తీసుకోవాలని కోరారు, లేనిపక్షంలో జిల్లా కలెక్టర్, సి డి ఎం ఏ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని కౌన్సిలర్ సౌజన్య జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. వెంటనే స్పందించిన మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్, మున్సిపల్ చైర్మన్ సత్యం, టౌన్ ప్లానర్ విజయ్, అసిస్టెంట్ టౌన్ ప్లానర్ శ్రీధర్ రెడ్డి తో కలిసి పరిశీలించారు.

## కారు ఢీకొని వ్యక్తి మృతి






**కొత్తకోట మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కొత్తకోట మండల పరిధిలోని నాట వేల్లి గ్రామంలో గల 44వజాతీయరహదారిపై కారు ఢీకొని అనంతపురం జిల్లా హిందూపూర్ గ్రామానికి చెందిన ఇస్మాయిల్ 45 సంవత్సరాలు అక్కడికక్కడే మృతి చెందారు. ఎస్సై మంజునాథ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గురువారం మృతుడు ఇస్మాయిల్ హిందూపూర్ నుండి హైదరాబాదుకు సీడ్ రోడ్డుతో వెళ్తున్న లారీలో వెళుతుండగా మార్గమధ్యంలో భోజనం చేయడానికి నాటవెల్లి శివారులో ఉన్న దాబాలో భోజనం చేసి రోడ్డు దాటుతుండగా జడ్చర్ల నుండి కర్నూలు వైపు వెళ్తున్న కారు టీఎస్ 06 ఎఫ్ సి 0161 నంబరు గల కారు డ్రైవర్ అతివేగంగా నడిపి ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. వాహనదారులు తెలిపిన వివరాల ప్రకారం సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై మంజునాథ్ రెడ్డి 108 కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది శతగాత్రుని వనపర్తి ఏరియా హాస్పిటల్ కి తరలించి చికిత్స పొందుతుండగా మరణించాడని శవాన్ని పోస్టుమార్టం కోసంవనపర్తి జిల్లా హాస్పిటల్ లో ఉంచినట్లు తెలిపారు. మృతిని అల్లుడు మక్బూల్ బాషా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## బస్టాండ్‌లో వ్యక్తి మృతి కేసు నమోదు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** వ్యక్తి మృతి చెందిన ఘటన కల్వకుర్తి బస్టాండ్‌లో చోటుచేసుకుంది. గురువారం కల్వకుర్తి ఎస్సై రమేష్ తెలిపిన వివరాలు అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలం మొల్గరా గ్రామానికి చెందిన ఉల్పర సైదులు గత ఆరు సంవత్సరాల నుండి కల్వకుర్తి పట్టణంలోని ఒకమహిళతో సహజీవనం చేస్తున్నాడని తెలిపారు, సదరు మహిళతో గొడవపడి మూడు రోజులుగా కల్వకుర్తి బస్టాండ్ ఏరియాలో ఎలాంటి ఆహారం తీసుకోకుండా అటు, ఇటు తిరుగుతూ కల్వకుర్తి పట్టణంలోని బస్టాండ్‌లో ఉదయం చనిపోవడం జరిగిందని ఎస్సై వెల్లడించారు, మృత దేహాన్ని కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, వారి బంధువులకు సమాచారం ఇవ్వడం జరిగిందని తెలిపారు, మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ పేర్కొన్నారు.

## మూడు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండలంలోని తిరుమలాపూర్ గ్రామ సమీపంలో గల దుందుభి వాగులో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారన్న సమాచారం రావడంతో గురువారం పోలీసు అధికారులు, రెవెన్యూ అధికారులు అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న మూడు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్టు ఎస్ఐ వెంకట్ రెడ్డి తెలిపారు. అక్రమ ఇసుకకు పాల్పడ్డ ఆయా ట్రాక్టర్ల డ్రైవర్లు, ఓనర్లపై వాల్టా చట్టం ప్రకారం చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అలాగే దుంధుభీ వాగు సమీపంలో నిల్వ ఉన్న ఇసుక డంపులను స్వాధీనం చేసుకున్నట్లు ఆర్ఐ ఖధీర్ తెలిపారు.

## పెద్ద వాగుపై బ్రిడ్జి పనులు పరిశీలించిన అయిజ మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న



**అయిజ మేజర్ న్యూస్ :** జోగుళాంబ గద్వాల జిల్లా అయిజ పురపాలక సంఘం పరిధిలో ప్రస్తుతం జరుగుతున్న పెద్దవాగుపై బ్రిడ్జి నిర్మాణం పనులను మునిసిపల్ చైర్మన్ చిన్న దేవన్న పరిశీలించి నిర్మిస్తున్న కాంట్రాక్టర్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పెద్ద వాగుపై అంబేడ్కర్ చౌక్ వద్ద బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. ఇట్టి పనులను నాణ్యతా ప్రమాణాలు పాటించి పూర్తి చేయాలని అలాగే బ్రిడ్జి నిర్మాణం వల్ల ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవ్వడం జరుగుతుందని, కాబట్టి ఇట్టి బ్రిడ్జి నిర్మాణం వీలయినంత త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని కాంట్రాక్టరను ఆదేశించారు. కార్యక్రమంలో అధికారులు, కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ మహిళా డిగ్రీ పీజీ కళాశాలలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ మరియు పీజీ కళాశాలలో గురువారం విద్యార్థినిలు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ద్వితీయ సంవత్సర విద్యార్థిని రేవతి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొలువు దీరిన నూతన ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వం లో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలందరికి ఫ్రీ ఆర్టిసి బస్సు సేవలను తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలకు అన్ని గ్రామీణ ప్రాంతాలకు అన్నిచోట్లకు విద్యార్థులకు ప్రతిరోజు ఉచితంగా ప్రయాణ సౌకర్యం ఉండడం ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు. పీజీ సెకండియర్ చదువుతున్న కుముదినీ దేవి మాట్లాడుతూ విద్యార్థులకంతా బస్సు పాస్ సౌకర్యం పల్లె వెలుగు బస్సుల్లో మాత్రమే ఉండేది కళాశాల సమయానికి చేరుకోలేకపోయే వారని కానీ ఇప్పుడు పల్లె వెలుగుతో పాటు ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో కూడా ఫ్రీ ఆర్టిసి బస్సు ప్రయాణ సౌకర్యం ఉంటుంది కాబట్టి విద్యార్థులందరూ కళాశాల సమయానికి చేరుకోవడం వలన కళాశాలలో మా హాజరు శాతం కూడా పెరుగుతుందన్నారు. బస్ పాస్ తీయడానికి లైన్లో నిలబడి ఎన్నో వ్యయ ప్రయాసలకు గురయ్యే వాళ్ళము కానీ ఇప్పుడు అలాంటి ఇబ్బంది లేకుండా ఫ్రీ ఆర్టిసి సేవల వలన మా భవిష్యత్తులో ఉన్నత చదువులకు ఇదొక చక్కని మార్గం ఏర్పడిందని ఆశిస్తున్నాము అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ ఎం విజయ్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా స్త్రీ తెలంగాణ నివాసితులకు ఉచిత టి ఎస్ ఆర్ టి సి బస్సు టికెట్లు ఇవ్వడం ద్వారా ప్రయాణభత్యం ఇది ప్రభుత్వం అందించిన రవాణాను విద్యార్థినుల ఉన్నత చదువులకు సులభతరం చేస్తుంది మరియు అవసరమైనప్పుడు సామాజిక కార్యక్రమాలలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అమీనా ముంతాజహాన్, మహిళా అధ్యాపకులు డాక్టర్ టి. విజయలక్ష్మి, సూరయ్య జబిన్ ,రాజేశ్వరి ,మంజుల ,త్రివేణి ,శ్రీవాణి ,శ్వేత మరియు పీజీ జువాలజీ విద్యార్థినిలు పాల్గొన్నారు.

## తెలంగాణ అయితాంగ సాయుధ పోరాట యోధుడు మాకినేని బసవ పున్నయ్య



**పాలమూరు మేజర్ న్యూస్ :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొని నాయకత్వం వహించిన యోధుడు మాకినేని బసవ పున్నయ్య అని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు అన్నారు.గురువారం సిపిఎం జిల్లా కార్యాలయంలో మాకినేని బసవ పున్నయ్య 107వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు .ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు మాట్లాడుతూ సిపిఎం పార్టీ నిర్మాతల్లో ఒకరుగా మాకినేని బసవ పున్నయ్య ఉన్నారని, భారత దేశంలో నిర్దిష్ట పరిస్థితులకు అనుగుణంగా పార్టీని నిర్మించడంలోనూ, దేశవ్యాప్తంగా కీలక భూమిక పోషించారని తెలిపారు. మొదటి పొలిటి బ్యూరోలో నవరత్నాలుగా చెప్పబడిన వారిలో ఆయన ఒకరని కొనియాడారు. సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు కిల్లె గోపాల్ మాట్లాడుతూ భారత దేశ పరిస్థితులకు అనుకూలంగా మార్క్సిజం లేని నిజాన్ని అన్వయించడంలో గొప్ప పాత్ర పోషించారని వివరించారు. బెంగాల్, కేరళ, త్రిపుర మూడు రాష్ట్రాల్లో సిపిఎం అధికారంలోకి తేవడంలోనూ వామపక్ష ప్రభుత్వాలను నిర్వహించడంలోనూ క్రియాశీలక పాత్ర పోషించా రని గుర్తు చేశారు. మార్క్సిస్ట్ సిద్ధాంతాన్ని ఎత్తుగడలను రూపొందించడంలోనూ అన్వయించడంలోనూ ఆయన దిట్ట అన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్య వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి, ప్రశాంత్, భరత్, ఆంజనేయులు, నందు సురేష్ ప్రవీణ్ కుమార్,భాస్కర్ పాల్గొన్నారు.

# అన్ని మలుపులే నూతన రహదారి పూర్తి

### - అధికారులు, గుత్తేదారుల నిర్లక్ష్యం - పొంచి ఉన్న మూల మలుపు ప్రమాదాలు





**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలో నూతనంగా రహదారి వేశారు కానీ ఈ రహదారిలో మలుపులు చాలా ఉన్నాయి,వాటి వద్ద నిండుగా కంపచెట్లు. ఎదురుగా ఏ వాహనం వస్తుందో తెలియని పరిస్థితి. అంతేకాకుండా ప్రమాదకర మలుపుల వద్ద కనీసం హెచ్చరిక బోర్డులు కూడా పెట్టకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి.నూతనంగా వేసిన ఈ రహదారికి మూలమలుపుల కు ఏర్పాటు చేయవలసిన హెచ్చరిక బోర్డుల ను, గుత్తేదారులు, అధికారుల నిర్లక్ష్యం వల్ల ఏర్పాటు చేయడం జరగలేదు. ఈ రహదారి మండలంలోని గౌరీదేవిపల్లి గ్రామం నుంచి గన్యాగుల గ్రామానికి వెళ్లే మార్గం, నిత్యం పలు వాహనాలు తిరుగుతూ ఉంటాయి. ఈ దారిలో సుమారు ఒక రెండు కిలోమీటర్ల వ్యవధిలోనే 13 మూల మలుపులు ఉండగా అందులో 10 మలుపులు ప్రమాదకరంగా ఉండడంతో ఈ ప్రాంతం ప్రమాదాలకు నిలయంగా మారింది. ఇప్పటికే ఈ ప్రాంతంలో పలు ప్రమాదాలలో పలువురు మృతిచెందగా.. చాలా మంది గాయాలపాలయ్యారు. అధికారులు స్పందించి మూలమలుపుల వద్ద కనీసం ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

# అంబరాన్ని అంటిన నవభారత్ క్రీడా సంబరం











పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – పాల్వంచ పట్టణ పరిధిలోని నవభారత్ పబ్లిక్ పాఠశాల 44వ వార్షిక క్రీడా దినోత్సవ సంబరాలు గురువారం వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్. ప్రియాంక అల విశిష్ట అతిథిగా, ఈ.నరేష్ (ఖో.ఖో కోచ్ ఇండియన్ రైల్వే టీం), నవ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్. యల్.వి.శరత్ బాబు, డి.జి.ఎం (హెచ్.ఆర్) నవలిమిటెడ్ యం.శంకరయ్య హాజరయ్యారు. పాఠశాల ప్రిన్సిపల్ ఎం.వి.శ్రీనివాస్‌రెడ్డి స్వాగతోపన్యాసం చేశారు. అనంతరం అతిధులు పాఠశాల విద్యార్థులు నిర్వహించిన మార్చిఫాస్ట్ కవాతుని తిలకించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ విద్యా సంవత్సరం క్రీడాజ్యోతిని వెలిగించే గౌరవాన్ని సి.బి.ఎస్.ఈ క్లస్టర్ లెవెల్ అథ్లెటిక్స్ సిల్వర్ మెడలిస్ట్ బి.కీర్తిశ్రీరాథోడ్ దక్కించుకున్నది. అనంతరం విద్యార్థులకు అథ్లెటిక్స్ ట్రాక్ పై 15 క్రీడా అంశాల్లో పోటీలను క్రీడా శిక్షకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ చిన్నారులు ప్రదర్శించిన టోక్యో ఒలంపిక్ 2020 క్రీడా నృత్యము, విద్యార్థులు ప్రదర్శించిన వివిధ ఆకృతులు గల పిరమిడ్లు, వ్యాయామం వల్ల శరీరధారుడ్యం పెంపొందించుకోవచ్చునని తెలిపే నృత్యం, ప్రపంచ శాంతిని ప్రబోధించే నృత్యము ప్రదర్శకులను ఆలోచింపచేశాయి. పాఠశాల వ్యాయామశిక్షకులు శ్రీమతి ఎన్. లక్ష్మివార్షిక నివేదికను సమర్పించారు. అనంతరం విజేతలకు ముఖ్య అతిధులు చేతుల మీదుగా బహుమతుల ప్రధానోత్సవం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు విద్యార్థులు భవిష్యత్తులో అవధులు లేని అందమైన సమాజానికి దోహదపడే ఆయుధాలు అని, క్రమశిక్షణ, వినయ విధేయతలు, విద్యార్థుల ఉన్నత దశకు దోహదపడతాయని ఆ రీతిగా విద్యార్థులను తయారు చేస్తున్న నవభారత్ యాజమాన్యాన్ని కొనియాడారు. ఆటలు విద్యార్థుల మానసికోల్లాసానికి, సామాజిక విలువలు, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవటానికి ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సమన్వయంతో నవభారత నిర్మాణానికి విద్యార్థులు తయారు అవ్వాలని విద్యార్థులను ప్రోత్సహించారు. తదనంతరం పాఠశాల జెండాను అవనతం చేసి కార్యక్రమాన్ని ముగించారు. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయుల బృందం వారిని కరతాళ ధ్వనులతో అతిధులను సాగనంపారు. ఈ కార్యక్రమానికి పాఠశాల వైస్. ప్రిన్సిపల్ ఎ.శ్రీదేవి సమన్వయకర్తగా వ్యవహరించారు.

# కార్మిక పక్షాన ప్రశ్నించే గొంతుక టిబిజికెయస్‌ను గెలిపించండి



**– ఏరియా టిబిజికెయస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వూకంటి ప్రభాకరరావు**

మణుగూరు, సూర్య (మేజర్‌న్యూస్) – జాతీయ కార్మిక సంఘాలు చంద్ర బాబు నాయుడు దగ్గర తాకట్టు పెట్టిన వారసత్వ ఉద్యోగాలను కెసీఆర్ అనేక మంది న్యాయనిపుణులు సంప్రదించి కారుణ్య నియామకాలు పేరిట సాధించి సింగరేణి కార్మిక వర్గానికి అందించడం జరిగిందని అయన చలువ వల్లనే నేడు సింగరేణి నందు యువరక్తం కనపడుతుందని ఆ ఘనత టిబిజికెయస్‌కే దక్కుతుందని బ్రాంచి ఉపాధ్యక్షులు వూకంటి ప్రభాకర రావు తెలిపారు. గురువారం కెసిహెచ్‌పిలో జరిగిన గెట్ మీటింగ్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 125 పైగా మెడికల్ బోర్డులు నిర్వహించి ఏరియాలో 400 పైగా కారుణ్య నియామకాలు అందించటం జరిగిందని తెలిపారు.. 44 మందికి పైగా ఉద్యోగాలకు బదులుగా రూ. 25 లక్షలు అందించడం జరిగిందని, కోల్ ఇండియాలో ఈ విధానం లేదని టిబిజికెయస్ కృషి ఫలితంగానే ఈ విధానం సింగరేణిలో అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మణుగూరు ఏరియా నందు కోట్ల రూపాయలతో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ప్రతి కార్మికుడికి కండ్ల ముందే టిబిజికెయస్ చేసిన అభివృద్ధి కనపడుతుందని రానున్న ఎన్నికలలో టిబిజికెయస్‌ను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.. ఎక్స్ టర్నల్ ద్వార 4000 మంది కి పోస్ట్ లు ఇప్పించిన ఘనత టి బి జి కె యస్ దే అన్నారు.తెలంగాణ ఇంక్రిమెంట్, కార్మిక్ పిల్లలు ఉన్నత విద్య ఐ ఐ టీ లాంటి కోర్సులు చదివితే వారికి ఫీజ్ రియంబర్స్ మెంట్, సంక్రాంతి క్రిస్మస్ రంజాన్ పండుగ లకు ఆప్షనల్ హాలీడే, మహిళలతో పాటు వికలాంగులకు కూడా కారుణ్య నియామకాలు అందించిన చరిత్ర టిబిజికెయస్‌దేనన్నారు. 9 సంవత్సర కాలంలో 64 పైగా డిమాండ్స్ సాధించి చరిత్ర సృష్టించడం జరిగిందని గతంలో ఉన్న కార్మిక సంఘాలు సాధించడం కంటే పోగొట్టడమే నేర్చుకున్నాయని అలాంటి సంఘాలు టిబిజికెయస్‌పై విషపు ప్రచారం చేస్తు కార్మికులను అయోమయనికి గురి చేస్తున్నాయని చేసిన అభివృద్ధి, సాధించిన హక్కులు మీ కల్ల ముందే ఉన్నాయని ప్రతి కార్మికుడు టిబిజికెయస్ కు అండగా నిలిచి బ్యాలెట్ పై ఉన్న పదవ నెంబర్ బాణం గుర్తుపై ఓటువేసి విజయం అందించడం ద్వార పెర్క్‌పై ఆలవెన్స్, సింగరేణి కార్మికులకు విధించే ఇన్‌కంటాక్స్‌ను తిరిగి చెల్లించే విధంగా కృషి చేస్తామని వీటితో పాటు మరిన్ని సంక్షేమ పథకాలు,హక్కులు సాధించడానికి టి బి జి కె యస్ కృషి చేస్తు కార్మిక పక్షాన పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవుఫ్, వీర భద్రయ్య, వెంకటేశ్వరరెడ్డి, కాపా శివాజి, డి.వి, రాజబాబు, రాజన్, బాలాజీ, రామారావు, ప్రవీణ్, పీక శంకర్, అజిత్, ముత్యం, అదిశంకర్, టిబిజికెయస్ శ్రేణులు, అభిమానులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సన్మార్గంలో నడిచేందుకు యేసు బోధనలు దోహదపడతాయి






**సెమి క్రిస్మస్ వేడుకల్లో జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్‌పాషా.**

పాల్వంచ రూరల్, సూర్య (మేజర్‌న్యూస్) – సన్మార్గంలో నడిచేందుకు యేసు బోధనలు దోహదపడతాయినీ సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే .సాబీర్‌పాషా అన్నారు. పాల్వంచ మండల పరిధిలోని సూరారం గ్రామంలో జీవజల సంఘాల ఆధ్వర్యంలో బుధవారం రాత్రి జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఏర్పాటు చేసిన క్రిస్మస్ కేకను కట్ చేసి క్రైస్తవ బోధకులకు, సోదరీ, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షమాగుణం, శాంతి, కరుణ, సహనం, ప్రేమతో జీవించిన క్రీస్తు జీవన గమనం నేటికీ అందరికి అచ్చునిరయాణమన్నారు. దాతృత్వం, త్యాగం ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలని ఆయన పేర్కొన్నారు. తద్వారా, మానవాళిని సత్యపథం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గనిర్దేశం చేశారన్నారు. దుర్మార్గం నుంచి సన్మార్గానికి, అమానుషత్వం నుంచి మానవత్వానికి, చెడు నుంచి మంచికి, దురాశ నుంచి దాతృత్వం, త్యాగాలకు జీసస్ బాటలు వేశారని ఆయన అన్నారు. పండగలు, వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. అనంతరం సూరారం చర్చ్ పాస్టర్ మోషి ఆధ్వర్యంలో నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఎండీ పాషా, లింగేశ్వర్, సైదులు, కాంగ్రెస్ నాయకులు వెంకన్న, సిపిఐ, కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన స్పీకర్‌కు శుభాకాంక్షలు తెలిపిన వేముల భారతి

అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్) – తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌గా ఏకగ్రీవంగా తీర్మానం పొంది ఎన్నికైన నూతన స్పీకర్‌ను అశ్వారావుపేట –1 ఎంపిటిసి వేముల భారతి ప్రతాప్ గురువారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. హైదరాబాద్‌లో నూతన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కలుసుకున్న భారతి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఒక సాధారణ ఎంపిటిసిగా తమ రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టి ఈరోజు స్పీకర్ స్థాయికి ఎదగడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.



## నేడే ఉద్యోగమేల



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పట్టణంలోని వాసవి నగర్ కన్యకా పరమేశ్వరి దేవాలయం ఎదురుగా ఉన్న హుస్నాబాద్ ఐటిఐ కళాశాలలో నేడు నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగమేల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ నాగరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఎంప్లాయిమెంట్ నాగర్ కర్నూల్ జిల్లా ఆధ్వర్యంలో హైదరాబాద్ వరుణ్ మోటార్స్, కల్వకుర్తి భగీరథ ఫర్టిలైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా 150 ఉద్యోగాలను భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు, ఉదయం 10 గంటల 30 నిమిషాల నుండి ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందన్నారు, ఐటిఐ లో ఏ ట్రేడ్ చదివిన నిరుద్యోగ యువతీ యువకులు అర్హులని తెలిపారు, అర్హులైన అభ్యర్థులకు నెలకు 15వేల జీతం ఇవ్వడం జరుగుతుందన్నారు, ఆసక్తిగల నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ నాగరాజు పేర్కొన్నారు, సమాచారం కొరకు 9701200819, 9885146244 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## కొండారెడ్డిపల్లి గ్రామ పాఠశాలను సందర్శించిన డీఈవో




**వంగూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలో గల కొండారెడ్డిపల్లి గ్రామములోని ఉన్నత ప్రాథమిక పాఠశాలలను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారండీఈవో గోవిందరాజులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మన ఊరు మన బడి పనులను పరిశీలించి పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. దీంతోపాటు అంగన్వాడి కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. అనంతరం డీఈవో ఉపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సమతుల్యత పెంపుకు ఉపాధ్యాయులందరూ కృషి చేయాలి అన్నారు. అనంతరం గ్రామ ఉపసర్పంచ్ వేమారెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలలకు కావలసిన సిబ్బందిని మంజూరు చేయాలని డి ఈ ఓ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ శంకర్ నాయక్ ఉన్నత పాఠశాల హెచ్ఎం మురళీధర్ రెడ్డి ప్రాథమిక పాఠశాల హెచ్ఎం లింగమయ్య ఉపసర్పంచ్ వేమారెడ్డి వంశీ రాఘవేందర్ కృష్ణయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ అధికారులను కలిసిన ఎమ్మెల్యేలు



**దేవరకద్ర(కౌకుంట్ల) మేజర్ న్యూస్ :** గురువారం హైదరాబాద్ లో జలసౌధ ఇరిగేషన్ అధికారులను కలసి కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ నుంచి రబీ సీజన్ లో పంట పొలాలకు నీళ్లు అందించే షెడ్యూల్ పై చర్చించిన దేవరకద్ర, నారాయణ పేట్, మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యేలు జి. మధుసూధన్ రెడ్డి,చిట్టెం పర్ణికా రెడ్డి ,వాకిటి శ్రీహరి, టీపీసీసీ అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి తదితరులు.

## సాయిబాబా సేవలో ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి



**నవాబ్‌పేట మేజర్ న్యూస్ :** ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి స్వగ్రామంలో సాయి బాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అర్చన చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంప్రసాద్ కృష్ణ రెడ్డి సూర్య ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ పిటిషన్‌లను పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ జి రవి నాయక్




**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** శాసనసభ ఎన్నికల కారణంగా పెండింగ్లో ఉన్న అన్ని రకాల రెవెన్యూ అంశాలకు సంబంధించిన పిటిషన్లను పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ ఆదేశించారు.గురువారం అయన సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయంలోని తన చాంబర్ నుండి తహసిల్దార్లు, రెవెన్యూ అధికారులతో రెవెన్యూ అంశాలపై సమీక్ష నిర్వహించారు.అక్రమంగా రవాణా చేసే ఇసుకకు సంబంధించి పెనాల్టీల బకాయిలన్నింటిని తక్షణమే డిడిలు చెల్లించాలని ఆదేశించారు. అక్రమ ఇసుక దంపులను గుర్తించి స్వాధీనం చేసుకోవడమే కాకుండా స్వాధీనం చేసుకున్న ఇసుకను ప్రభుత్వ అవసరాలకు వినియోగించేలా ప్రతిపాదనలు పంపించాలన్నారు. జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా ఇదివరకు లాగే తహసిల్దారులు, పోలీస్ తదితర అధికారులతో టాస్కోఫోర్స్ బృందం ఏర్పాటు చేసి అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఫిల్టర్ ఇసుక అరికట్టాలన్నారు. పట్టాదారులు ఇసుక సరఫరా చేసే వారితో ఇసుక తవ్వకానికి ఒప్పందం చేసుకోకూడదని, ఒకవేళ ఎక్కడైనా ఇసుక ఉన్నట్లయితే ప్రభుత్వ, ప్రజల అవసరాలకు ఉపయోగపడే విధంగా ఇసుక తవ్వుకునేందుకు అనుమతికై ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు.కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులన్నిటిని పరిష్కరించాలని, ముఖ్యంగా ఎక్కువ రోజులు పెండింగ్లో ఉన్న వాటికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. వివిధ రకాల ధృవపత్రాల జారికి వచ్చిన దరఖాస్తులను పెండింగ్లో లేకుండా పరిష్కరించాలని చెప్పారు. ప్రజావాణి ద్వారా వచ్చిన 47 పిటిషన్లు తక్షణం పరిష్కరించాలని, రాష్ట్రస్థాయిలో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతి వారం ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నందున అక్కడి నుండి పిటిషన్లు వచ్చే అవకాశం ఉన్నందున వీటిపై దృష్టి కేంద్రీకరించి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. భూములకు సంబంధించి తహసిల్దారులకు వచ్చే సర్వే, విచారణ వంటి అవసరమున్న వాటిని అత్యంత ప్రాధాన్య ఇచ్చి క్లియర్ చేయాలని తెలిపారు.ధరణి దరఖాస్తులు, ఈ- ఆఫీసులో ఉన్న పెండింగ్ ఫైళ్లు పరిష్కరించాలని, అదేవిధంగా కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు సంబంధించిన వివరాలు పంపాలన్నారు .మండలాలలో వారి పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన రావు, ఆర్డిఓ అనిల్ కుమార్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ డి కిషన్ రావు, మైనస్ ఏ డి విజయకుమార్, గృహ నిర్మాణశాఖ ఈ ఈ వైద్యం భాస్కర్, అన్ని మండలాల తహసిల్దారులు, కలెక్టర్ కార్యాలయ విభాగాల అధిపతులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## పది ఉత్తమ ఫలితాల సాధనలో ఉపాధ్యాయుల పాత్రే కీలకం - డిఈఓరవీందర్



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** గురువారం పట్టణంలోని సమగ్ర శిక్ష సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ పాల్గొన్నారు. జడ్చర్ల మేడ్చల్ బాలానగర్ రాజాపూర్ మండలాలకు సంబంధించిన ప్రధానోపాధ్యాయులు , మహబూబ్నగర్ అర్బన్ మరియు గ్రామీణ మండలం దేవరకద్ర కౌకుంట్ల భూత్పూర్ మండలాలకు సంబంధించిన ప్రధానోపాధ్యా యులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎఫ్ ఎల్ ఎన్ మరియు ఉన్నతిల అమలు తీరు కాంప్లెక్స్ సమావేశాల నిర్వహణ ఫేషియల్ అటెండెన్స్, బడి బయటి పిల్లల సర్వే సైన్స్ ఫెయిర్ నిర్వహణ తల్లిదండ్రుల సమావేశాల నిర్వహణ మొదలగు అంశాల పైన సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. సమావేశంలో డిఈఓ రవీందర్ మాట్లాడుతూ, విద్యాశాఖ అధికారులు, మండల నోడల్ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాఠశాల అన్ని తమ పరిధిలోని అన్ని పాఠశాలలను సందర్శించి పకడ్బందీగా మానిటరింగ్ నిర్వహించాలన్నారు వివరాలను తెలంగాణ ఎడ్యుకేషన్ యాప్ లో నమోదు చేయవలెనని సూచించినారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధనను అందించవలెనని పాఠశాలలో మధ్యాహ్న భోజనం సరిగ్గా అమలు చేయవలెనని తెలిపారు.పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిలో విద్యా ప్రమాణాలు పెంపొందించాలని తద్వారా పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి ప్రతి ప్రధానోపాధ్యాయుడు కృషి చేయవలెనని సూచించారు .మూడో శనివారం నాడు నిర్వహించనున్న తల్లిదండ్రుల సమావేశం కు ప్రత్యేకంగా చొరవ తీసుకొని తరగతి ఉపాధ్యాయులచే ఆయా తరగతి విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా సంప్రదించి సమావేశ నిర్వహణను తెలిపి పెద్ద మొత్తంలో తల్లిదండ్రులు పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయుటకు కృషి చేయవలెనని సూచించారు. కార్యక్రమంలో సీఎంఓ బాలు యాదవ్ బైకాని, ఏ ఎం ఓ దుంకుడు శ్రీనివాస్ ,ప్లానింగ్ కోఆర్డినేటర్ గోవర్ధన్ గౌడ్ , మండల విద్యాశాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## భూ కబ్జాలకు పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోండి

### - బాలానగర్ తాసిల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**బాలానగర్ మేజర్ న్యూస్ :** బాలానగర్ మండల కేంద్రంలోని 118 సర్వేనెంబర్ లో 18 ఎకరాల భూమినీ కబ్జా చేసిన చేసిన ఓ రియాల్టర్ పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిడి గుట్ట శంకర్ నాయక్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం తో పాటు స్థానిక పోలీస్ స్టేషన్లో రాతపూర్వక ఫిర్యాదు చేశారు సుమారు 20 కోట్ల విలువ గల ఈ భూమిని రాజాపూర్ మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందినఓ బడా భూస్వామి బినామీ పేర్లపై కబ్జా చేసి ఓ రియల్ ఎస్టేట్ సంస్థకు విక్రయించారని శంకర్ నాయక్ ఫిర్యాదులో పేర్కొన్నారు స్థానిక తాసిల్దార్ మరియు జిల్లా కలెక్టర్ ఈ భూ అక్రమలపై సమగ్ర విచారణ నిర్వహించి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక నయాబ్ తాసిల్దార్ దేవేందర్ కు మరియు ఏఎస్ఐ శ్రీనివాస్ రావు కు ఫిర్యాదు చేశారు.